


# మెంటాలిటీలు

**1. గవర్న్ మెంటాలిటీ**





గవర్న్ అనగా పాలించు, లేదా శాసించు. తెలుగులో బుకాయించు, లేదా చెలాయించు. గవర్నమెంటు ఉద్యోగంలో చేరగానే అబ్బ నది గవర్న్‌మెంటాలిటీ నాబడును. ఉదాహరణము : రైల్వేలో బుకింగాఫీసాయన, ఇంక్వయిరీలాయన, పోస్టాఫీసులో ఇచ్చు తపాలాబిళ్ళలమ్మబడునాయన, తాలూకా పేలులో పర్మిట్లిచ్చునాయన.

ఈ మెంటాలిటీ తరచుగా ఇళ్ళలోకూడా కనిపిస్తూ వుంటుంది.





**2. పోస్టుపోన్ మెంటాలిటీ :**

(పోస్టల్ శాఖవారికికూడా ఈ అభ్యాసం లేకపోలేదు. ఉత్తరాలకన్న టెలిగ్రాములు ఒక్కోసారి పెందరాళే చేరడానికి ఇదే కారణం) గవర్న్‌మెంటాలిటీలో ఇదొకశాఖ. ఈ శాఖీయులకు భవిష్యత్తుమీద విశ్వాసం జాస్తి. దీని సాంకేతిక పరిభాష : రేపుచూదాం. రేపు రాదాం, రేపు రావయ్యా...





దీన్ని మొదట కనిపెట్టి వ్రతవిధానంగా మానవులకు ఉపదేశించింది పార్వతీదేవి అని పౌరాణికులమతం. వినాయకుడు తనపెళ్ళి చేయవలసిందిగా అడిగినప్పుడల్లా తను గోడ మీద రాసివుంచిన 'రేపు' అనే మాటని పార్వతి చూపించేదట:





అయితే ఈమధ్య చరిత్ర పరిశోధకులు చెప్పేదాన్నిబట్టి మద్రాసు ముఖ్యమంత్రిగా ఉండేరోజుల్లో కామరాజుగారు ఈ మెంటాలిటీని మళ్ళీ వాడుకలోకి తెచ్చారని తెలుస్తుంది. 'పార్కలాం' (చూద్దాం) అనేది ఆయన ఊత పదం. ఆయన కాంగ్రెసు అధ్యక్షులయ్యాక కాంగ్రెసుకూడా ఈ అభ్యాసం అలవరచుకుని చెయ్యదలచినవి, చేస్తానని చెప్పినవి అన్నీ వాయిదా వేయడం అలవాటు చేసుకుంది. (ఉదా : ప్రజలందరికు తిండి, బట్ట, భూసంస్కరణలు, సోషలిస్టుసమాజము వగైరా) కాని కిట్టనివాళ్ళు ఈ వాయిదాకు అసలు కారణం మరోటి చెబుతారు. చెప్పినవన్నీ చేసేస్తే, వచ్చే ఎన్నికలలో చెయ్యడానికి వాగ్దానాలు, ఇవ్వడానికి స్లోగన్లు ఉండవనే బెంగతోనే కాంగ్రెసు ఈ మెంటాలిటీని అలవర్చుకున్నదట.

**3. అడ్జస్ట్ మెంటాలిటీ :**




అనగా సర్దుకుపోవుట. బార్లలో, రైళ్ళలో, ఒంటికాలిమీద నుంచుని సర్దుకుపోవడం, ఇంట్లో శ్రీమతి ఉప్పులో పప్పు తక్కువ



వేసినా, కార ంలో కూర ి రిచి పోయినా సర్దుకుపోవడం. ఒకడు కొన్న పేపరుతో పది మంది సర్దుకోవడం, పెరగని ్తంలోనే జీవితాన్ని సర్దుకుపోవడం, మం్ర పదవి రాక పోయినా ఏ కమిటీ అధ్యక్ష ః దవితో నో, గవర్నరు గిరీతోనో సర్దుకు ివడం దీనికి ఉదాహరణలు, అసలు భారతీ య వేదాంతమే




సర్దుకుపోవడంతో ప్రార ంభమవుతుంది. సంస్కృతంలో దీన్నే "మన ర్మ" వాదం అంటారు.

ఇంకా చెప్పాలంటే, ప్ర ాస్వామ్యంలో ప్రతివాడికీ ఇది వెన్నతో పెట్ట విద్య. ఇన్ కంటాక్సు అకౌంట్స్ వేసే వాళ్ళు నిత్యం చేసే తపస్సు. ఇండియాలో చా ాామంది ఒక పూట భోజనంతోనే అడ్జస్టవుత న్నారు, ఒక గిట్టని వాడి (అనగా అపోజిష , పొలిటిషియన్) అంచనా ప్రకారం చాలా ుంది రోజుకు పావలాతో సర్దుకుంటున్నారు. కొందరు నెలకు లక్షతో తంటాలు పడుతున్నార.




**4. డిపార్టుమెంటాలిటీ :**

ఇదికూడా గవర్నమెంటాలి ీలో భాగమే ఒక పనిని ముక్కలుచేసి వేరు వేరు డిపార్టుమెంట్లకు తలోటి పంచడం. ని జరగదు కనుక ప్రతి డిపార్టుమెంటు ప్పు తమది కాదు, మరోదాన్ని అని తో సె య్యే డ ం వల్ల సులభం అవుతుంది.




**5. అడ్జర్న మెంటాలటీ :**

ఇదన్నీ, అమెండ్ మెంటాలిటీన్ని పార్లమెంటాలిటీలోకి వస్తాయి. శాసనసభ్యులు ఈ ధోరణులు విధిగా అలవర్చుకుని వుండాలి.

**6. స్టేట్ మెంటాలిటీ :**


ఇది నాయకులందరికీ వుండేదే. ఇదే లేకపోతే దినపత్రికలు నిండడం కష్టం. ఇది మరీ ఎక్కువగా వున్న వాళ్ళు మంత్రులైపోతారు.

ఇండియాలో ప్రతి రాష్ట్రప్రభుత్వానికి ఇది తగు మోతాదులో వుంటుంది: ప్రతి స్టేటూ



మరొక దానికన్న ఎక్కువగా బాగుపడి పోవాలని చూస్తుంది. దాంతో కేంద్రప్రభుత్వం పని ఇరకాటం అవుతుంది.

**7. సంకోచ్ మెంటాలిటీ :**




ఇంగ్లీషనుకునేరు. ఇందులో సగమ్మాట తెలుగే. కాపోతే మునిమాణిక్యం (హెర్మిట్ డైమండ్)గారు ఆరోపించినట్లు శబ్దాశ్రయ హాస్యం. ఇంగ్లీషు, తెలుగు మాటల కలయికతో పుట్టినట్టి నవ్వు (నిజం ?) ఇది కలిగిన




వారు నిత్యశంకితులు. ఈ ధోరణికి ఉదాహరణ ఇదే తీసుకుందాం. వీరికి అన్ని డౌటే హాలే. (శ. హా.) ఇందువల్ల నవ్వొవస్తోందా? వచ్చేది నవ్వేనా ? ఒకవేళ నవ్వే అయితే, రాసింది తెలుగూ సేనా ? వాడికింగ్లీషొచ్చా ? వస్తేచాలు, కాపీకొట్టినట్టే. ఇది కాపీజ తే (ఆనందం ... హమ్మయ్య)



**8. ఎన్నార్జి మెంటాలిటీ :**

ఇది తెలుగువాళ్ళకి బాగా అలవాటు. పద్యాలు రాసే ప్రతివాడు మహాకవి. సి వేషాలువేసే ప్రతివాడూ మహానటుడు. ప్రతి మంత్రి దేశసేవకుడు. కొంచెం పచ్చగా వున్నవాడు కాపిటలిస్టు. కాళిదాసుతెలుగువాడే. మనవాళ్ళుట్టి వెధవాయిలోయ్.


ముళ్ళపూడి
వెంకట
రమణ

"నేనేమిటిసార్ ! మా తమ్ముడు నన్ను మించిన జీనియస్."

**9.** కంటెంట్ మెంటాలిటీ :

**10.** ఎంటర్‌టెయిన్ మెంటాలిటీ :

ఈ రోజుల్లో సినిమాలన్నీ ఈ కోవకు




చెందినవే. ట్రాజిడీల విషాద సన్నివేశాల్లో కూడా నవ్వొచ్చేయడానికి ఇదే కారణం.


**11.** మేనేజ్ మెంటాలిటీ :

గుమాస్తాలో ఇంక్రిమెంటాలిటీ అంకురి స్తోందని పసిగట్టిన యజమానిలో ఈ మేనేజ్ మెంటాలిటీ విజృంభిస్తుంది.

చెయ్యవలసింది చేస్తే ఎందుకు చేశావు? చెయ్యకపోతే ఎందుకు చెయ్యలేదు ? చెయ్య గూడనిది చెయ్యకపోతే ఎందుకు చెయ్యలేదు? చేస్తే ఎందుకు చేశా ... చెయ్యలే ...

**12.** మింటాలిటీ :

మంత్రుల్లో, ప్రొహిబిషన్, పి. డబ్ల్యు. డి. రైల్వే మొదలైన శాఖలలో దొరుకుతుంది అని 'గిట్టని' వాళ్ళంటారు.



**13.** ఆర్మ్య మెంటాలిటీ :

దీన్ని తిరగేస్తే అగ్రి మెంటాలిటీ.

"ఎలాగైనా రష్యావాళ్ళున్నారే, సైన్సులో గొప్పవాళ్ళండీ."

"ఆఁ ఏంగొప్పలెద్దురూ ? అవన్నీ అమెరికానుంచి కొట్టేసినవే !"

"అది నిజమేననుకోండి."

"ఏమిటండీ నిజం ? తెలియకడుగుతాను, అమెరికావాళ్ళుమాత్రం పొడిచేశారా? జర్మనీ నుంచి నేర్చుకున్నవేగా ఈ రాకెట్లు, యాటం బాంబులు ..."

"అవును. అసలు అమెరికాలో సైంటిస్టు లంతా జర్మనీవాళ్ళేనట."

"ఏడిశారు. జర్మనీవాళ్ళకి ఒరిజినాలిటీ ఎక్కడేడిసిందండీ ? మన వేదాలన్నీ చదివి వాటిల్లోంచి కాపీ కొట్టేశారు."

"మరే మరే ! మనవాళ్ళకి మన వేదాలని ఉపయోగించుకునే తెలివితేటలుకూడా లేక పోయాయి."

"తెలివితేటల్లేకపోతే మనవాళ్ళు వేదాలెలా రాశారండీ. మీదంతా చాదస్తంగాని."

"మన పూర్వులు గొప్పవాళ్ళేనను కోండి."

"ఏంగొప్పండీ? బోడిగొప్ప. వాళ్ళ మూలంగానే దేశమిలా అఘోరిస్తోంది."

"......"

**14.** "సెంట్" మెంటాలిటీ :

ఈమధ్య రష్యావెళ్ళి కొత్తరకం సెంట్లు కొనుక్కొచ్చిన కేంద్రమంత్రి సత్యనారాయణ సిన్హాగారికే కాదు; ఈ మెంటాలిటీ మొత్తంపై ఇండియా ప్రభుత్వానికి ఉంది. అమెరికానుంచి వీలైనన్ని "సెంట్లు" సంపాయించాలని దాని తాపత్రయం.

**15.** ట్రీట్‌మెంటాలిటీ :

ఇది డాక్టర్లకు బొత్తిగా సంబంధంలేని విషయం. సినిమా రచయితల్లో బాగా కనిపిస్తుంది. సినిమా కథలు ఎవరుపడితేవాళ్ళు రాయగలరు. వాటిని ట్రీట్ చెయ్యడానికే ప్రత్యేకమైన తెలివితేటలు కావాలి. అందుకే సినీరచయితల్లో వీళ్ళదొక విశిష్టస్థానం. సినీ కథలు రాసినవారిలో వాల్మీకి, వ్యాసుడు, కాళిదాసు, షేక్స్పియరు, గురజాడ, శరత్ మొదలైనవాళ్ళున్నారు. వాళ్ళ కథల్ని సినీ రచయితలు ట్రీట్‌చేసి వాళ్ళరోగం కుదర్చడాన్నే ట్రీట్‌మెంటాలిటీ అంటారు.



**16.** ఎక్స్‌పెరి మెంటాలిటీ :

ఇది గవర్నమెంటాలిటీలో ఇంకోభాగం. బ్లాకులనీ, సమితులనీ, సహకార సంఘాలనీ, రేషనింగ్ అనీ, కంట్రోళ్ళనీ, ప్రొహిబిషన్ అనీ గవర్నమెంట్లు రకరకాల పద్ధతులు ప్రజలమీద ఎక్స్‌పెరిమెంట్లుచేస్తూ వుంటాయి.


కొత్తగా కాపరానికొచ్చిన కోడళ్ళలో ఈ మెంటాలిటీ అధికం. ముఖ్యంగా వంటలపై వారి పరిశోధనలు జరుగుతూ వుంటాయి. హోటళ్ళకు గిరాకీ హెచ్చడానికి ఇదొక కారణం.

డాక్టర్లు రోగ్గులపై శాంపిల్ మందులతో ఎక్స్‌పెరిమెంట్ చేయడానికి, ఒక్కోసారి మునిసిపాలిటీ నీళ్ళతో ఎటువంటి జ్వరానికైనా చికిత్స చేయడానికి ఈ మెంటాలిటీ తోడ్పడు తుంది. రోగులు ఒక్క జ్వరానికి అయిదారుగురు డాక్టర్లతో ఎక్స్‌పెరిమెంట్ చేయడానికి కూడా ఇదే కారణం.

తెలుగు సినిమాల్లో ఇది బొత్తిగా కనబడదు.

**17.** ఎంకరేజ్ మెంటాలిటీ :

ఈ మెంటాలిటీని ప్రజలలో ఎంకరేజ్ చేయడానికి ఎన్నికలప్పుడు నాయకులు చాలా శ్రమపడతారు. "నాకు మీ వోటువేసి దేశ్సేవకు నన్ను ఎంకరేజ్ చెయ్యండి" అని నిర్మొహమాటంగా అడిగేస్తారు. పత్రికల వారికికూడా ఇది అలవాటే. వారి స్లోగన్ "మాకే మీ నోటు"




□□□